ప్రజాశక్తి

గురువారం 10 జులై 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు






గుంటూరులో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు


నరసరావుపేటలో భారీ ప్రదర్శన

కార్మిక నినాదం.. సమ్మె విజయవంతం..

- నిలిచిన బ్యాంకు, బీమా, పోస్టల్, మిర్చియార్డు కార్యకలాపాలు
- లేబర్ కోడ్‌ల రద్దు కోసం నినదించిన కార్మికులు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ ర్యాలీలు
- పోరాటాలు కొనసాగుతాయని ఉద్ఘాటన

దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మిక సంఘాల పిలుపు మేరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో బుధవారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టాఫీసు సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామీణ బ్యాంకుల్లో అధికారులు సైతం సమ్మె పిలుపు ఇవ్వటంతో పూర్తిగా మూతపడ్డాయి. జాతీయ బ్యాంకుల్లో ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొనటంతో లావాదేవీలు స్తంభించాయి. పలు శాఖల్లో ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. గుంటూరు మిర్చియార్డు, కోల్డ్ స్టోరేజీలు, మిర్చి గూడేలలో కార్యకలాలు పూర్తిస్థాయిలో స్తంభించాయి. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అన్ని పట్టణాలు, మండలం కేంద్రాల్లో భారీ ర్యాలీలు జరిగాయి.

ప్రజాశక్తి-గుంటూరు

లేబర్ కోడ్‌ల రద్దు, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, 8 గంటల పనివిధానం కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు గుంటూరులో బుధవారం చేపట్టిన సమ్మె జయప్రదమైంది. బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టాఫీసు సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామీణ బ్యాంకుల్లో అధికారులు సైతం సమ్మె పిలుపు ఇవ్వటంతో పూర్తిగా మూతపడ్డాయి. జాతీయ బ్యాంకుల్లో ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొనటంతో లావాదేవీలు స్తంభించాయి. ఎస్ఐసిలోనూ ఉద్యోగులు పూర్తి స్థాయిలో సమ్మెలో పాల్గొన్నారు. అదే విధంగా కార్మికులు పూర్తి స్థాయిలో సమ్మెలో పాల్గొనటంతో మిర్చియార్డు, కోల్డ్ స్టోరేజీలు, మిర్చి గూడేలలో కార్యకలాలు పూర్తిస్థాయిలో స్తంభించాయి. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లు దాదాపు 1200 మందికిగాను అందరూ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం నుండి బిఆర్ స్టేడియం వరకూ వందలాది మంది కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ వర్కర్లు, ఆటో కార్మికులు, ఎన్‌జిరంగా యూనివర్సిటీ కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు విడనాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేసి, కార్మిక చట్టాలు పునరు ద్ధరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు వందేళ్ల కాలంలో పోరాడి సాధించుకున్న కనీస వేతన చట్టం, బోనస్ చట్టం, పనిగంటల చట్టం వంటి దాదాపు 29 చట్టాలను రద్దు చేసి, యాజమాన్యాలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లుగా మార్చారని విమర్శించారు. కార్మికులకు హక్కులు కోల్పోతున్నారన్నారు. లేబర్ కోడ్‌లకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలోనూ 8 గంటల పనివిధానాన్ని రుద్ద చేసి, 10 గంటల

2లో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమ్మెతో అయినా ప్రధాని మోడీ దిగి వచ్చి లేబర్ కోడ్ అమలు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజుఫర్ అహ్మద్ డిమాండ్ చేశారు.

సమ్మెలో భాగంగా కార్మిక, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రైమన నరసరావుపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద నుండి స్టేషన్ రోడ్‌లోని గాంధీ పార్క్ వద్ద వరకు భారీ ర్యాలీ చేశారు. ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబిరం వద్ద సభకు సిఐటియు నాయకులు షేక్ సిలార్ మసూద్ అధ్యక్షత వహించగా ముజఫర్ అహమ్మద్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కార్మిక వర్గానికి తీరని నష్టమన్నారు. పని గంటలను 10 నుండి 14 గంటలకు పెంపు ఇఎస్ఐ, పిఎఫ్ రద్దు వంటివి కార్మికులపై పడతాయని చెప్పారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు డి.శివకుమారి, ఎంసిపిఐ(యు) నాయకులు రెడ్ బాషా, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు ఏడుకొండలు, పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు కె.రాంబాబు తదితరులు మాట్లాడుతూ రానున్న నాలుగేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టు చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు బి.ఎన్.ప్రసాద్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మస్తాన్‌వలి, కోటిరెడ్డి, సుబ్బారావు, లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఎల్ఐసి ఏజెంట్స్, ఆశా, అంగన్వాడీ, మున్సిపల్, 102, 108, ఇతర సంఘాలు ప్రగతి గ్యాస్ వర్కర్స్ యూనియన్, ప్రగతి పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సాగర్‌కు జలకళ

- శ్రీశైలం నుంచి పెరిగిన ప్రవాహం
- ఆయకట్టులో సాగుపై స్పష్టత ఇవ్వని యంత్రాంగం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శ్రీశైలం దాదాపుగా నిండిపోవడంతో బుధవారం సాగర్‌కు నీటి ప్రవాహం అనూహ్యంగా పెరిగింది. సాగర్ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 590 అడుగులు కాగా గత రెండు రోజుల్లో 10 అడుగుల నీటి మట్టం పెరిగింది. ప్రస్తుతం నీటి మట్టం 536.90 అడుగుల వద్ద కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి 1,17,868 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయంకు వచ్చి చేరుతోంది. సాగర్ నీటి గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా ప్రస్తుతం 181.93 టిఎంసిల నీటి నిల్వ ఉంది. ఇదే రీతిలో ఎగువ నుంచి ప్రవాహం కొనసాగితే 10 రోజుల్లో సాగర్ పూర్తిగా నిండే అవకాశం ఉంది. గతేడాది

2లో





ప్రీ పిహెచ్‌డి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంఫిల్ పార్ట్-1, ప్రీ పిహెచ్‌డి-2025 పరీక్షల ఫలితాలను ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావు బుధవారం విడుదల చేశారు. ఆర్ట్స్, సైన్స్, ఫార్మసి, ఇంజినీరింగ్ కళాశాలల నుంచి ఈ పరీక్షలకు పరిశోధకులు హాజరుకాగా 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 18వ తేదీలోగా ఒక్కో పేవరకు రూ.1500 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

శేషారత్నం.. అవయవదానం..

పలువురికి మరో జీవితాన్నిచ్చిన బ్రెయిన్ డెడ్ అయిన మహిళ



అవయవాలను తరలిస్తున్న వైద్యసిబ్బంది.. ఇన్‌సెట్‌లో శేషారత్నం

ప్రజాశక్తి - మంగళగిరి

మండలంలోని నిడమర్రు గ్రామానికి చెందిన 63 ఏళ్ల మండేపూడి శేషారత్నం ఈనెల 1వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆమెను మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ చేర్చగా 8వ తేదీన ఆమెకు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. జీవన్‌దాన్‌పై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారి సమ్మతించారు. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవన్‌దాన్ సన్నిహిత సమన్వయంతో అవయవ పునరుద్ధరణ ప్రక్రియను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. కాలేయం, రెండు మూత్రపిండాలు, కళ్లను

2లో



వర్సిటీని సందర్శించిన ఎస్‌టి కమిషన్ చైర్మన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య గంగాధరరావు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వర్సిటీలోని ఎస్టీ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు రమావత్ అంజి నాయక్, ఉధ్యక్షుడు భూక్య కృష్ణ నాయక్ వర్సిటీలో అధ్యాపక పోస్టుల భర్తీ, గెస్ట్ ఫ్యాకల్టీ, క్లాస్ 4 ఉద్యోగాలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, క్యాజువల్ వర్కర్స్, పీహెచ్ డి. అడ్మిషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ చైర్మన్ శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. వర్సిటీ అందించే యూఆర్ఎఫ్ సరిపోవడం లేదన్నారు. ఫీల్డ్ వర్క్‌కు, హాస్టల్ మెస్ బిల్లులకు అదనంగా భారం పడుతుందని పేర్కొన్నారు. మా సమస్యలు పరిష్కరించేలా అధికారులను ఆదేశించాలని కోరారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యస్ టి కేటగిరి విద్యార్థుల ప్రవేశాలు, వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, యసి విద్యార్థులకు, ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? ఉద్యోగ నియామకాలు, బ్యాక్ లాగ్ పోస్టులు వాటి భర్తీకి తీసుకుంటున్న చర్యలు, నియమ నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అనే వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వర్సిటీ అధికారులు స్పందిస్తూ ఉద్యోగ నియామకాలు ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు రోస్టర్ ప్రకారం భర్తీ చేస్తున్నట్లు వివరించారు. వర్సిటీలో యస్సి. యస్ టి నెట్ ద్వారా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చైర్మన్ దష్టికి తీసుకెళ్ళారు. ఈ సమావేశంలో రెక్టార్ కె. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ జి. సింహాచలం, తాత్కాలిక ఓఎస్ డి ఆచార్య రవికుమార్, యస్సి, యస్టి సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ అబ్రహం లింకన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య వీరయ్య, ఆచార్య సురేష్ కుమార్, ఆచార్య పాల్ కుమార్, ఆచార్య లింగరాజు, వివిధ శాఖల అధికారులు, కోఆర్డినేటర్లు, వార్డెన్లు, పాల్గొన్నారు.

పునర్విభజన దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు

ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ గృహ సముదాయాలను పరిశీలించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడి వద్ద నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గహ సముదాయాలను శాసనసభ స్పీకర్ సి హెచ్ అయ్యన్న పాత్రుడు బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై సంతప్తి వ్యక్తం చేశారు. స్పీకర్ కు సి ఆర్ డి ఎ హౌసింగ్ అండ్ బిల్డింగ్స్ (హౌసింగ్ ప్రాజెక్ట్స్) విభాగ చీఫ్ ఇంజినీర్ ఎన్ శ్రీనివాసులు, ఇతర ఇంజినీరింగ్ విభాగ అధికారులు భవనాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలు, ఇంటీరియర్ గురించి వివరించారు. మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు శాసనమండలి, శాసనసభ సభ్యుల కోసం నిర్మిస్తున్నట్లు అధికారులు స్పీకర్‌కు చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు శాసనసభాపతి సూచించారు. భవన సముదాయాల వద్ద ఏర్పాటు చేస్తున్న పలు సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సమస్యలపై అర్జీలు పెట్టుకోండి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని వరగాని మరియు నాగులపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. పశు సంవర్ధక శాఖ నుండి ఏడిఏ శైలజా హాజరు అయినారు. ప్రభుత్వం అందించే పథకాలు గురించి ఆమె వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులు అన్నదాత సుఖీభవ కింద సమస్య లు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులు దగ్గర గ్రీవెన్స్ పెట్టుకొనే అవకాశం ఉందని రైతులు గమనించగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్బినేనిగుంటపాలెం వెటర్నరీ డాక్టర్ బి స్వాతి, వీహెచ్ఏ షాలిని, రైతులు పాల్గొన్నారు.

తాడేపల్లి ఎస్సైగా శ్రీనివాస్

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి నూతన ఎస్సైగా స్వామి శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వీరేంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రాజధానిలో రేపు 'ప్రపంచ జనాభా దినోత్సవం'

హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఈ నెల 11 వ తేదీన రాజధాని అమరావతి లో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో నిర్వహించే వేడుకలలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎస్పి సతీష్ కుమార్ ఇతర అధికారులు బుధవారం పరిశీలించారు. సభా స్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్, తాగునీరు, పారిశు ధ్య పనులు తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎ భార్గవ్ తేజ,గుంటూరు ఆర్ డి ఓ శ్రీనివాసరావు,సిపిఓ శేషశ్రీ,డిపిఓ నాగసాయి కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రావణ్ బాబు,తుళ్లూరు డి ఎస్ పి మురళి కష్ణ,ఎంపిడివో కానూరి శిల్ప, తహశీల్దార్ బి సుజాత పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎస్పి సతీష్ కుమార్,ఇతర అధికారులు



శేషారత్నంకు నివాళులర్పించి.. కుటుంబీకులను సత్కరిస్తుతన్న వైద్యబృందం

శేషా'రత్నం'.. అవయవదానం..

(మొదటి పేజీ తరువాయి)

మార్పిడి కోసం కేటాయించారు. ఎయిమ్స్ మంగళగిరిలో రెండవ కాడవెరిక్ కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించింది. మరొక కిడ్నీని, చిన్న అవుటపల్లి, విజయవాడలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్-రీసెర్చ్ ఫౌండేషన్‌కు, కాలేయాన్ని తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్‌కు, కార్నియాలను (కళ్ళను) విజయవాడలోని ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఈ సందర్భంగా శేషరత్నం భౌతికకాయాన్ని బుధవారం ఎయిమ్స్ మంగళగిరి డీన్ అకడమిక్, మెడికల సూపరింటెండెంట్, జాయింట్ మెడికల్ సూపరింటెండెంట్ ఫ్యాకల్టీ, సిబ్బందితో పాటు గుంటూరు జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎరుగుల అన్నపూర్ణ, మంగళగిరి తహశీల్ధార్ కె.దినేష్ రాఘవేంద్ర, ఆర్ఐ కె.గోపి సందర్శించి నవాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను సత్కరించారు.

సాగర్‌కు జలకళ

(మొదటి పేజీ తరువాయి)

ఆగస్టు చివరిలో సాగర్ జలాశయం నిండి గేట్లు ఎత్తగా ఈ ఏడాది జులై మొదటి వారంలోనే భారీ ప్రవాహం వస్తుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పులిచింతలలో గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం 18.04 టిఎంసిల వద్ద నీటి నిల్వ కొనసాగుతోంది. పులిచింతలకు ఎగువ నుంచి ఇంకా నీటిని విడుదల చేయడం లేదు. అయితే నాగార్జున సాగర్‌లో ఈ ఏడాది ముందుగానే నీటి ప్రవాహం వస్తున్నా నీటి పారుదల, వ్యవసాయ శాఖ అధికారులు సాగర్ ఆయకట్టులో ఖరీఫ్‌లోనే వరికి అనుమతి ఇచ్చే విషయంలో ఇంతవరకు స్పష్టమైన ప్రకటన చేయలేదు. వరి సాగుకు అనుమతిపై ఉత్కంఠ కొనసాగుతుంది. సాగర్ నుంచి దిగువకు 4646 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా ఈ నీటిని ఎడమ కాల్వకు మళ్లిస్తున్నారు. గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాలకు ఇంత వరకు కాల్వలకు నీటి విడుదల చేపట్టలేదు. ఇప్పటి వరకు నీటిపారుదల అభివృద్ధి సలహా మండలి సమావేశం జరగలేదు. సాగర్ ప్రాజెక్టు కమిటీ, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు కూడా ఇంత వరకు సమావేశం నిర్వహించి ప్రస్తుత ఖరీఫ్‌లో నీటి విడుదల, పంటల సాగుపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. దీంతో రైతుల్లో అయోమయం నెలకొంది. గతేడాది మిర్చి సాగులో నష్టాలు రావడం వల్ల ఈ ఏడాది మిర్చికి బదులుగా పత్తి, వరి, మొక్కజొన్న, సోయాబీన్ తదితర పంటల వైపు రైతులు దృష్టి సారించే అవకాశం ఉంది. కానీ అధికారులు, ప్రాజెక్టు కమిటీ ఇంత వరకు స్పష్టమైన హామీలు ఇవ్వకపోవడంతో రైతుల్లో అస్పష్టత నెలకొంది.

కార్మిక నినాదం.. సమ్మె విజయవంతం..

(మొదటి పేజీ తరువాయి)

పనివిధానం తీసుకొస్తుందన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావట్లేదన్నారు.వీటితోపాటు రైతులకు స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు వంటి లక్షల మంది స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావట్లేని, వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. లేబర్ కోడ్‌లను దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలుకు పూనుకున్నారని, కార్మిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. 10 గంట పనివిధానం, రాత్రి వేళ మహిళలతో పనిచేయించే అవకాశం కల్పించటం, ఓటీల సమయం పెంచటం వంటగి అందులో భాగమేనన్నారు. పని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసి, అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు సేవలు చేస్తున్నాయని మండిపడ్డారు. లాభదాయకంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను, బ్యాంకులు, రైల్వేలు, బీమా తదితర సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పోరాడాలని పిలుపునిచ్చారు. సభకు సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించగా ఎఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు యు.నాగేశ్వరరావు, రైతుకూలీ సంఘం నాయకులు విష్ణు, ఏరువాక రైతు సంఘం పి.కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు బి.ముత్యాలరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పి.సాయికుమార్, ఎపి బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, బి.సువర్ణబాబు, బిఎస్‌పి నాయకులు వాసు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వీరాస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి - గుంటూరు

సమ్మెలో భాగంగా జనరల్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి యూనిట్ సభ్యులు అరండల్ పేటలోని యూనైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కార్యాలయం ఎదుట ప్రదర్శన చేశారు. అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మన్నవ సాంబశివరావు మాట్లాడుతూ ఏకరీతి 30 శాతం ఫ్యామిటీ పెన్షన్ ఇవ్వాలని, ఎల్ఐసితో సమానంగా పనిచేసే ఉద్యోగులకు తక్షణం వేతన సవరణ చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలనూ పరిష్కరించాలని డిమండ్ చేశారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి

జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ప్రతినెల 9వ తేదీ గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేయడం అభినంద నీయమని అమరావతి మండల పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ హనుమంతరావు మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన బిడ్డల కొరకు గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసు కోవాలని అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యు లు డాక్టర్ గోసుల సరస్వతి మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం అయ్యేవరకు వైద్యుల సూచనల మేరకు మందులు బలవత్తరమైన ఆహారం తీసుకుంటేనే బిడ్డ పుట్టిన తర్వాత ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించి సేవ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్‌కుమార్, బిజెపి సీనియర్ నాయకులు మద్ది దాత్రి నారాయణ,బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు నేరెళ్ల హనుమంత రావు, ఆసుపత్రి సిబ్బంది మేకల శ్రీనివాసరావు, షేక్ సంసుద్దీన్, గండు నవీన్, మేకల రామారావు అశోక్, జన చైతన్య సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. గర్భిణీలకు పెరుగన్నం, కోడిగుడ్లు, డ్రై ఫ్రూట్స్ లడ్డులు, ఖర్జూర పండ్లు, మామిడికాయలు, బెల్లంతో తయారుచేసిన కొబ్బరి లౌజ్ పంపిణీ చేశారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - మాచర్ల : శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. .

ప్రజాశక్తి - పెదకూరపాడు : ప్రజా సంక్షేమం, అభివద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయమని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ ఏరియాలో సుపరిపాలలో తొలి అడుగు పేరుతో ఇంటింటికి టిడిపి నాయకులు పర్యటిస్తున్నారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో భాగంగా వినుకొండ మండలంలోని చీకటిగల పాలెం గ్రామంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

కృష్ణా నదిలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండల పరిధిలోని మాదిపాడు గ్రామ కృష్ణానది ఒడ్డున గుర్తు తెలియని వద్ధుని మతదేహాన్ని స్థానికులు కనుగొని పోలీసులు సమాచారం అందించారు. అచ్చంపేట పోలీసులు మృత దేహాన్ని వెలికి తీశారు. అతని వయసు సుమారు 50 సంవత్సరాలు ఉండవచ్చనీ, ఒంటిపై తెల్లని చొక్కా, ఎరుపు ఆకు పచ్చ కలిగిన అంచుపంచ ఉన్నాయని గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శివాలయంలో చోరీ

ప్రజాశక్తి - తెనాలి



దుండగులు పగులగొట్టిన హుండీ

రూరల్ గ్రామం కొలకలూరులో అతి ప్రాచీన దేవాలయం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ అగస్తీశ్వర స్వామి దేవస్థానం (శివాలయం)లో బుధవారం తెల్లవారు జామున చోరీ జరిగింది. ఉదయం ఆలయంలో పూజల నిమిత్తం వచ్చిన భక్తులు ప్రధాన ద్వారం తాళం, హుండీ తాళాలు పగలగొట్టి ఉండ టానికి గమనించి ఆలయ కార్య నిర్వహణాధి కారికి సమాచారం ఇచ్చారు. ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్లూస్ టీంను పిలిపించి ఆధారాలు సేకరించారు. హుండీలో సుమారు రూ.20 వేలు అపహరణకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎంతో చరిత్ర కలిగిన పురాతన ఆలయంలో సీసీ కెమెరాలు లేకపోవడం గ్రామంలో చర్చనీయాంశమైంది.

పంట సాగుదారుల చట్టంపై ప్రచార ఉద్యమం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పంట సాగుదారుల చట్టంపై డిబిఆర్సీ ఆధ్వర్యంలో ప్రచార ఉద్యమం బుధవారం దళిత బహుజన రిసార్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల అధ్యక్షతన నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం తహశీల్దార్ జి.కరుణకుమార్ కరపత్రం ఆవిష్కరించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు, భూమి ఉన్న యజమానులకు లబ్ధి పొందాలనే ఉద్దేశంతో ఎవరైతే పొలాలు సాగు చేస్తూ కౌలుకు వేస్తున్నారో వీఆర్వోని కలిసి సిసిఆర్సి కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆ కార్డు పొందిన వారికి పంట నష్టం జరిగితే ప్రభుత్వం వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తుం దని తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కోడూరి శివపార్వతి, సచివాలయం సిబ్బంది కూడా కరపత్రాన్ని ఆవిష్కరించారు.

గాయపడిన కార్మికుడు మృతి

ఫ్యాక్టరీ ఎదుట మృతుని కుటుంబీకులు ధర్నా

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద గల పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీలో ఏడు సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికునిగా పని చేస్తున్న ఉప్పుతోళ్ళ మల్లయ్య గతనెల 29న కర్మాగారంలో ఇనుప గ్రిల్స్ మీద పడడంతో గాయాలపాలై చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి గుంటూరులోనే ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు ఎస్ఐ సిహెచ్ నాగార్జున తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మిట్టగుడిపాడు గ్రామానికి చెందిన మల్లయ్యకు ప్రమాదంలో కుడిచేతితో పాటు ఇతర అవయవాలకు కానరాన్ని దెబ్బలు తగిలి పది రోజుల నుంచి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు భార్య లక్ష్మమ్మ, నలుగురు సంతానం. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

కార్మికుని మృతదేహంతో ఫ్యాక్టరీ మెయిన్ గేట్ ముందు ధర్నా

ఫ్యాక్టరీలో విధి నిర్వహణలో ఉండగా మృతి చెందిన ఉప్పుతోళ్ల మల్లయ్య కుటుంబీకులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బంధువులు ఫ్యాక్టరీ మెయిన్ గేటు ముందు మృతదేహంతో నిరసనతో పాటు ధర్నా నిర్వహించారు. వాహనాలను లోపలకు పోనీయకుండా అడ్డుకున్నారు. బుధవారం సాయంత్రం పొద్దుపోయే వరకు నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికునికి నష్టపరిహారం చెల్లించాలని బంధువుల డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిని ఆర్యవైశ్యులు సంఘ నాయకులు కొప్పు రావూరి కోటేశ్వరావు కేటాయించటం హర్షించదగ్గ విషయం అంటూ ఆర్యవైశ్య నాయకుడు సూరే కిషోర్ అన్నారు. బుధవారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆశీస్సులను కోటేశ్వరావు తీసుకున్నారు. సూరే పున్నారావు, చలువాది అప్పారావు, రామకష్ణ, కోట సాంబయ్య, కొలిశెట్టి ప్రభాకర్ ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎమ్మెల్యేని కలిశారు.

సొసైటీ చైర్మన్‌గా రత్నకుమార్

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరు పిఎసిఎస్ చైర్‌పర్సన్‌గా పెద కూర పాడు గ్రామానికి చెందిన ఏటుకూరి రత్నకుమార్‌ను ప్రకటించారు. బుధవారం తాళ్లూరు పిఎసిఎస్ కమిటీని విడుదల చేశారు. అందులో చైర్‌పర్సన్‌గా కూరపాడు గ్రామానికి చెందిన రత్నకుమార్, సభ్యులుగా తాళ్లూరు గ్రామానికి చెందిన కె.సుందరరామిరెడ్డి, బలుసుపాడు గ్రామానికి చెందిన బండి అప్పారావును ప్రకటించారు. రత్నకుమార్ మాట్లాడుతూ చైర్‌పర్సన్‌గా నియమించటానికి కృషి చేసిన పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బాలామృతం రవాణాకు టెండర్

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఐసిడిఎస్ కార్యాలయం నుండి అంగన్వాడీ కేంద్రాలకు బాలామృతం రవాణా చేసే టెండర్కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కార్యాలయ సిడిపిఓ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రవాణాకు సంబంధించి పేపర్స్ ఫుల్ పోర్సులో ఉండాలని తెలిపారు. జూలై 25 నుంచి రెండు సంవత్సరాలు కాల వ్యవధి ఉంటుందని పేర్కొన్నారు. రెండున్నర కిలోల ప్యాకెట్లకు రూ.5లు ఇస్తారని తెలిపారు. టెండర్ వేయటానికి రూ.20వేల డిడి దరఖాస్తుతో పాటు అందించాలని తెలిపారు. రవాణా చేయకుండా మధ్యలో ఆపేసిన, పక్కదారి పట్టించిన డిపాజిట్ మొత్త తిరిగి ఇవ్వరని పేర్కొన్నారు. రవాణా మొదలుపెట్టిన తర్వాత ప్రతి నెలలో ఐదు నుంచి ఏడు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. నిబంధనలకు ఇష్టమైన వారు మాత్రమే టెండర్ దాఖలు చేయాలని కోరారు. టెండర్ దాఖలు చేసేవారు తాళ్లూరు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జగ్గారావు

రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు అన్నారు. నరసరావుపేట మండలంలోని రావిపాడు గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నరసరావుపేట పట్టణంలో పలు విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాలలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రైతులకు విక్రయించే విత్తనాలు ఎరువులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని, రైతులు అడిగిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇవ్వాలన్నారు. దుకాణాలలో విత్తనాలు ఎరువులు పురుగు మందుల నిల్వలు, ధరలు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి కె.బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఉమారాణి, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే భార్య

ప్రజాశక్తి - వెల్దుర్తి

వెల్దుర్తి ఎస్సీ కాలనీలో టిడిపి స్వపరి పాలన ఇంటింటి కార్యక్రమంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సతీమణి శోభారాణి కాలనీ వాసులకు టిడిపి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లి వందనం పథకం అందరికీ అందిందా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సర్టిఫికెట్ అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ లక్ష్మిపతి

బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఐతానగర్ కొత్తమాసు తులసీదాస్ కమ్యూనిటీ హాల్లో బుధవారం ఎన్నికల కమిషన్, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ, ఎలక్షన్ ఫారాలపై బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రెండో రోజు కొనసాగిన శిక్షణలో 106 నుంచి 159 పోలింగ్ స్టేషన్లకు చెందిన బిఎల్ఓలకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ వి లక్ష్మీపతిరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఓఎస్డీ ఎన్.ఏసురత్న, రెవెన్యూ కార్యాలయం సీనియర్ అసి స్టెంట్ ఎస్ జగన్ మోహనరావు, పురపాలక సంఘం వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ మంజుల అన్నారు. బుధవారం స్థానిక పాఠ శాలలో టీడీపీ,జనసేన నేతలతో కలిసి మొక్కలు నాటే కార్య క్రమాన్ని చేపట్టారు. తెలుగు యువత జిల్లా కార్యదర్శి రామిశెట్టి సైదారావు, జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు, సుధాకర్‌రెడ్డి, ఘంటా ధనుంజయరావు, రామకృష్ణ, పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్), పిడుగురాళ్ళ
ఓ.యస్. నెం. 218/2023

తురకా సాంబయ్య ....వాది
మరియు
తురకా కిరణ్ .... ప్రతివాది
టు,
తురకా కిరణ్, తండ్రి యలమంద, ప్రొక్లెయినర్ ఓనర్, ఆదర్శ నగర్, పిల్లుట్ల రోడ్డు, పిడుగురాళ్ళ, పల్నాడుజిల్లా.

ఈ నెంబరు దావాను వాది మీపై దాఖలు చేసినాడు. సదరు దావాలో ప్రతివాది అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, ఈ పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ఆర్డరు వేసినారు. కావున వాయిదారోజు అనగా ది. 15-7-2025 ఉదయం 10-30 గం.లకు పై కోర్టు ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

వాయిదాతేది : 15-7-2025

ఎస్.ఆర్.ఆనంద్,
వాది తరఫు న్యాయవాది, గుంటూరు.

IN THE COURT OF SUBORDINATE JUDGE AT AMBATTUR
O.S. NO. 116 OF 2023

M/s. iOPEX Technologies Pvt Ltd,. Rep By its Senior HR Executive , L.Aravind Raj S/o. Loganathan, AmBIT IT Park , No.32, Ambattur Industrial Estate , 2nd Mani Road, Ambattur, Chennai -600 058. … Plaintiff

VS

Mr.Aleemulla Shaik, (Employee ID.5520), 2-4-15,Mollavari Street, Ponnur, Guntur-522 124, Andhra Pradesh. …Defendant

To,
Mr. Aleemulla Shaik, (Employee ID.5520), 2-4-15,Mollavari Street, Ponnur, Guntur, Andhra Pradesh-522 124.

NOTICE

Take notice that the above suit O.S. NO. 116 OF 2023 filed by plaintiff against you and came up for hearing on 23.04.2025 before the Hon'ble Subordinate Judge At Ambattur and the Hon'ble Judge directed to effect Paper Publication to the summon to you returnable by 22.07.2025. Please take notice that the above suit is posted on 22.07.2025 for your appearance at 10.30 a.m. before the Hon'ble Subordinate Judge At Ambattur either in person or through your counsel, failing which the matter will be decided in your absences .

M/s. S. SARAVANAN
(ADVOCATE)

జనరల్ నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి.నెం.25/2025

బిట్వీన్:
రామినేని శ్రీనివాస రావు, తండ్రి.సత్యన్నారాయణ, నివాసం.డోర్ నెం.7-303,యడ్లపల్లి గ్రామం, టి చుండూరు మండలం, బాపట్లజిల్లా.......పిటీషనరు
మరియు
1)మూలపరెడ్డి ధర్మ తేజ, 2)కొంకిమల్లా వనజా కుమారి, 3)అప్పాలా రమణ, 4)కోగంటి యశ్వంత్, 5)అంగలూరి వెంకట శివ కుమార్, 6)ఆరాధ్యుల శ్రీకాంత్, 7)శృంగారపు రాజేష్, 8)పడాల సత్యనారాయణ రెడ్డి, 9)కోర్నగంటి నాగేశ్వరరావు, 10)వలివేటి శ్రీనివాస రావు, 11) ది అఫీషియల్ రిసీవర్, గుంటూరు ....రెస్పాండెంటు

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కొరుచూ దాఖలు చేసిన పిటిషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.17-07-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:17-07-2025

జె.శ్రీనివాస రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
తెనాలి, గుంటూరు జిల్లా,
సెల్. 81426 76540

ప్రకటన

మా క్లైయింట్ పల్నాడు జిల్లా, వినుకొండ మునిసిపాలిటి, వినుకొండ టౌన్, విష్ణుకుండి నగర్, వాటర్ ట్యాంక్, డోర్ నెం. 23-1100-4/1రు కాపురస్తుడు, మాదినేని తిరుమలయ్య గారి కుమారుడు మాదినేని లక్ష్మి నారాయణ గారు, వయస్సు 46 సం॥లు, ఆధార్ నెం. 8978 02880914రు గారిచే సంజాయిషీ, పొంది ఈక్రింది విధముగా ఇచ్చిన పత్రిక ప్రకటన.

నా క్లైయింట్ తాలూకూ ఖాతా నెం.744రు గల బొల్లాపల్లి మండలం, బొల్లాపల్లి గ్రామములోని బొల్లాపల్లి గ్రామ డి.నెం. 8 రు య. 1-50ట్లు, డి.నెం. 9 రు య.3-40ట్లు వెరశి 4-90ట్లు కు సంబందించిన ఒరిజినల్ పట్టాదారు పాసుపుస్తం, టైటిల్ డీడ్ లు, స్టేట్ బ్యాంక్ చెక్కు నెంబర్లు 059170, 059171, పాన్ కార్డు నెం. ARQPM 77533, డిపార్టుమెంటు ID Card, 5000/-లు డబ్బులు పేరేచర్ల నుండి వినుకొండకు డోన్ ట్రైన్ నెం. 17228రు టిక్కెట్టు నెం. 69452045 రు ప్రయాణిస్తుండగా సాతులూరు వద్దకు వచ్చిన పిదప చూచుకొనగా మార్గ మద్యలో పోయినవి అని గ్రహించి మరల వినుకొండ నుండి పేరేచర్లకు ట్రైన్ నెం.17252 రు టిక్కెటు నెం. 69046221 తీసుకొని మార్గమధ్యలో పరిశీలించి వెతికననూ దొరకలేదని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

పై ఒరిజినల్ పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్ లు, స్టేట్ బ్యాంక్ చెక్కు నెంబర్లు 059170, 059171, పాన్‌కార్డు నెం. ARQPM7753B, ID Card, 5000/-లు డబ్బులు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

వినుకొండ.
తేది: 09/07/2025.

K.S.M.V. NAIDU B.Com, L.L.B.,
ADVOCATE & NOTARY
KOTHAPET, VINUKONDA-522647
PALNADU DISTRIT. Cell: 9949110064.

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.194/2021

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.SRIRAM BHASKARA RAO AND OTHERS ...OPPONENTS

TO

OPPONENT NO.3: MR.SRIRAM RAVI KUMAR, S/O.LATE.SRIRAM BHASKARA RAO, R/O.C/O.CHINNA APPA RAO, NEAR SEETHA RAMA SWAMY TEMPLE, PEDA GARLAPADU (P), DACHEPALLI (M), PALNADU DIST.

OPPONENT NO.4:MR.KOTHAMASU SAIDA RAO, S/O.VENKATESWARLU, PROP.M/S.VIJAYALAKSHMI GENERAL STORES, CHANDRAMOULI NAGAR, 5/3, GUNTUR.

OPPONENT NO.6: Mrs. KOTHAMASU LATHA, W/O.K.SAIDA RAO, R/O.D.NO.5-90-23/1A, OPP. SAITEJA APARTMENTS, CHANDRAMOULI NAGAR, 5/3, GUNTUR.

OPPONENT NO:7. Mrs.GUNDA RENUKA, W/O.LATE.G.SRINIVASA RAO, R/O. C/O. SRIRAM RAVI KUMAR, NEAR SEETHA RAMA SWAMY TEMPLE, PEDA GARLAPADU (P), DACHEPALLI (M), PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.3,4,6 and 7 of you and 3 others for recovery of Rs.43,449/- (Rupees FORTY THREE THOUSAND FOUR HUNDRED AND FORTY NINE ONLY) and the same is posted to 19-07-2025 for the appearance of you i.e., Opponent Nos.3,4,6 and 7 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT.

హక్కుల కోసం పిడికిలెత్తి నినాదం


సత్తెనపల్లిలో..

ప్రజాశక్తి పల్నాడు జిల్లా విలేకర్లు


కార్మిక హక్కులు, చట్టాలు, వ్యవసాయ పరిరక్షణ కోసం కార్మిక, కర్షక సంఘాల పిలుపు మేరకు బుధవారం దేశావ్యాప్తంగా చేపట్టిన సమ్మె పల్నాడు జిల్లాలో విజయవంతమైంది. పలు రంగాల కార్మికులు, స్కీమ్ వర్కర్లు, రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర ఉద్యోగులు విధులను బహిష్కరించి తమ హక్కుల కోసం నినదించారు. ప్రదర్శనలు, మానవహారాలు నిర్వహించడంతోపాటు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఇందులో భాగంగా **సత్తెనపల్లి** పట్టణంలో మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్స్, మార్కెట్ యార్డ్ ముఠా కార్మికులు, ఎల్ఐసి, బ్యాంకింగ్ తదితర రంగాల్లో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. మార్కెట్ యార్డు నుండి ఆర్ అండ్ బి బంగ్లా, తాలూకా సెంటర్, గడియాస్తంబం సెంటర్ మీదుగా తాలూకా సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. అక్కడ శాస్త్రి గారి విగ్రహం వద్ద జరిగిన సభకు సిఐటియు నాయకులు ఎం.హరిపోతురాజు అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రకతి వనరుల నుండి కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకున్నదని, అందుకే 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని అన్నారు. ఇవి అమలైతే కార్మికుల పరిస్థితి దారుణంగా తయారవుతుందని చెప్పారు. పంటలకు మద్దతు ధరల్లేక రైతులు విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు, అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో 2014 నాటి నుండి రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో కొత్తగా రిక్రూట్మెంట్ లేకపోవడంతో ఉన్న సిబ్బందిపై పని భారం మరింత పెరిగిందని చెప్పారు. వీటన్నింటికీ వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలన్నారు. అనంతరం వివిధ రంగాల నాయకులు వి.చంద్రకళ, డి.విమల, షేక్ జానీ, జి.చలమయ్య, ఎ.వీరబ్రహ్మం మాట్లాడారు. కె.శివదుర్గారావు, కె.ఆంజనేయులు, జె.రాజ్‌కుమార్, జి.రజిని, ఎం.జ్యోతి, వంశీ, సుధా, బాష పాల్గొన్నారు. **సత్తెనపల్లి రూరల్** మండలం రెంటపాళ్లలో ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు కౌలురైతు సంఘం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుల్ మీటర్లను బిగించడం ఆపాలన్నారు. పంటల బీమాను అమలు చేయాలని, కౌల్దార్లందరికీ గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కూలి బకాయిలు విడుదల చేయాలన్నారు. ఎం.నరసింహారావు, ఆర్.పూర్ణచంద్రరావు, జె.భగత్, డి.మేరమ్మ, అనూష, డి.అమూల్య, డి.పెద్దబ్బాయి, అనిల్, బి.వెంకటనారాయణ, సత్యవతి పాల్గొన్నారు. **యడ్లపాడులో** సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు, స్కీమ్ వర్కర్లు, కర్షకులు స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రం నుండి సమ్మె ప్రదర్శన చేశారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, సిఐటియు నాయకులు టి.సుశీల మాట్లాడారు. సిపిఎం, వివిధ సంఘాల నాయకులు ఎన్.కాళిదాసు, ఎ.సుబ్బారావు, కె.రామారావు, ఆంజనేయలు, కె.బుజ్జి, కె.నాగేశ్వరమ్మ, మాధవి పాల్గొన్నారు. బ్యాంకు సిబ్బంది సైతం సమ్మెలో పాల్గొనడంతో లావాదేవీలు స్తంభించాయి. **పిడుగురాళ్లలో**లోని తహశీల్దార్ కార్యాలయం నుండి హైలాండ్ సెంటర్ వరకు సిఐటియు, ఎఐటియుసి, సిటియు తదితర కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేశారు. నాయకులు టి.శ్రీనివాసరావు, ఎం.రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీని పట్టణ ప్రాంతాలకూ విస్తరించాలన్నారు. ఒ.కృష్ణ, ఎ.బాలయ్య, డి.శాంతమణి, హాజరా, బి.రామారావు, డి.మార్తమ్మ, కె.వీరమ్మ, మార్తమ్మ, జి.శ్రీను, వి.శ్రీను, షేక్ బాబు, కోటేశ్వరరావు, ఎస్.వెంకటకృష్ణ, ఏసు, జగన్నాథం పాల్గొన్నారు. **గురజాలలోని** పాటిపాటేశవురీ అమ్మవారి గుడి వద్ద నుండి బస్టాండ్ వరకు సిఐటియు, ఎఐటియుసి, సిటియు, రైతుకూలి సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. కారంపూడి రోడ్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. నాయకులు టి.శ్రీనివాసరావు, హుస్సేన్, ఎ.లక్ష్మీశ్వర్‌రెడ్డి, పి.అబ్రహం లింకన్, నాగేశ్వరరావు, ఎన్.రామకోటయ్య, ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడారు. దేవకుమారి, రత్నం, ప్రమీల, మాబుల, జ్యోతి, సీత, శకుంతల, వెంకటరమణ, పాల్గొన్నారు. **ఈపూరులో** ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పడ్డారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. ఎం.దేవసహాయం, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **మాచర్లలో** సిఐటియు, ఎఐటియుసి, సిటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్‌లో మానవహరంగా ఏర్పడ్డారు. బి.మహేష్, ఎం.శ్రీనివాసరెడ్డి, అబ్రహం లింకన్ మాట్లాడారు. **విజయపురిసౌత్‌లోని** కుడి జలవిద్యుత్ కేంద్రం ప్రధాన ద్వారం వద్ద జెఎసి నాయకులు, ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. జెఎసి చైర్మన్ జి.రాజారెడ్డి, సెక్రటరి డి.అములునాయక్, కన్వినర్ బి.సూరబ్బంద్, కో-చైర్మన్ వెంకటేశ్వర్లు, కో-సెక్రటరి రాణి, కో-కన్వినర్ రామకృష్ణ, ఎన్.సాంబశివరావు, మెంబర్స్ ఎస్.అక్బర్, రేవతి, సిహెచ్ తిరుపతిరావు, వై.వెంకటేశ్వర్లు, మనోహరమ్మ, సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **రాజుపాలెం**లో సిఐటియు కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీర్యాలీ చేశారు. జిల్లా నాయకులు జి.రవిబాబు మాట్లాడారు. స్కీమ్ వర్కర్లకు యాప్‌ల భారాన్ని తొలగించాలన్నారు. అంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతి పత్రాన్ని అందచేశారు. షేక్ అహ్మద్, బుచ్చారావు, సంజీవరావు, మార్తమ్మ, దుర్గ, సుజాత, మరియమ్మ, ప్రసన్న, లక్ష్మి పాల్గొన్నారు. **వినుకొండలో** సిఐటియు కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్, పల్నాడు రోడ్, ఎల్ఐసి ఆఫీస్, ఎన్ఆర్‌టి రోడ్ల నుండి శివయ్య స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కె.శివరామకృష్ణ, వెంకటప్పయ్య, సిహెచ్ శ్రీనివాసరావు, ప్రసన్న, భాస్కర్, కరిముల్లా, సురేష్ రాజా, జి.నవీన్ కుమార్, రంజాన్ బి, తిరుమల లక్ష్మి, నాగలక్ష్మి, మునివెంకటేశ్వర్లు, ఆంజనేయులు, గోపాలకృష్ణ, ఫణికుమార్, శేషావలి పాల్గొన్నారు. **పెదకూరపాడులో** బస్టాండ్ సెంటర్ నుండి సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.మల్లీశ్వరి, ఎఐటియుసి నాయకులు కె.శరత్ మాట్లాడారు. **బెల్లంకొండ**లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెడ్‌పి పాఠశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. డిప్యూటీ తహశీల్దార్ అంజలీదేవికి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు జి.రవిబాబు మాట్లాడారు. **ముప్పాళ్ల**లోని ప్రదర్శన చేపట్టారు. రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, కె.సాంబశివరావు, ఆర్.వెంకటేశ్వర్లు, ఐ.వెంకటరెడ్డి, ఎన్.సాంబశివరావు, టి.అమరలింగేశ్వరరావు, కె.నాగేశ్వరావు, టి.బ్రహ్మయ్య, జి.చిన్నారావు, పి.సైదాఖాన్, టి.మస్తాన్‌రావు, డి.వెంకటేశ్వర్లు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, నార్నెపాడు సర్పంచ్ కె.ప్రభాకర్, వీరమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు. **అమరావతి**లో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గాంధీ బొమ్మ వరకు ప్రదర్శన చేశారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు బి.సూరిబాబు, బి.రామకృష్ణ మాట్లాడారు. లీల, దుర్గ, నాగేంద్రం, బుజ్జి, రాజు, కోటేశ్వరరావు, సైదాబీ, సతీష్, మొహద్దీన్‌వలి, విజయ్, శ్రీనివాసరావు, చెన్నకేశవరావు పాల్గొన్నారు. **అచ్చంపేటలో** పంచాయతీ కార్యాలయం వద్ద నుండి గ్రామంలోని నాలుగు వీధుల్లో ర్యాలీ, అనంతరం రాస్తారోకో చేశారు. సిఐటియు నాయకులు టి.హనుమంతరావు మాట్లాడారు. పి.ప్రసాద్, ఆర్.వెంకటేశ్వర్లు, కెకె.రెడ్డి ఎఐటియుసి నాయకులు శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు షేక్ బుజ్జి, ఏడుకొండలు పాల్గొన్నారు. **చిలకలూరిపేటలోని** ఎన్.ఆర్.టి. సెంటర్ నుంచి గడియార స్తంభం, కళామందిర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ చేశారు. వివిధ సంఘాల నాయకులు పి.వెంకటేశ్వర్లు, టి.ప్రతాప్‌రెడ్డి, ఎస్.లూథర్, ఎస్.బాబు, బి.కోటానాయక్, టి.బాబురావు, సాద్విక్, సుభాని, నిర్మల, పి.భారతి, పి.శివకుమారి, ఎం.రాధాకృష్ణ పాల్గొన్నారు. **నకరికల్లు**లో బ్యాంకులను, ప్రభుత్వ కార్యాలయాలను మూయించారు. సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు మాట్లాడారు. లక్ష్మారెడ్డి, అప్పిరెడ్డి, కోటేశ్వరరావు, వెంకటరమణ, కుమారి, బాలమ్మ, రామాంజనేయ నాయక్, బాల, మునీర్, సారమ్మ, సుజాత, ముంతాజ్ పాల్గొన్నారు. **రెంటచింతల**లో సిఐటియు ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడ్డారు. నాయకులు టి.నాగేశ్వరావు మాట్లాడారు. మరియదాసు, ఎలీషా పాల్గొన్నారు. **రొంపిచర్లలో** చెరువు కట్ట సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరాజు మాట్లాడారు. కె.రామారావు, నాగేశ్వరరావు, లక్ష్మి, లూథియానా, కె.అంజమ్మ, ఎన్.విజయలక్ష్మి, ఎస్.నాగమల్లేశ్వరి, బి.బాలకోటయ్య, నరేష్ ఫణీంద్ర, శ్రీను, తిమ్మరాజు పాల్గొన్నారు. **కారంపూడి**లో సిపిఐ, ఎఐటియుసి, ఎఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం నాగులేరు బ్రిడ్జిపై రాస్తారోకో చేశారు. సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా, సిపిఐ (ఎంఎల్) నాయకులు జె.పద్మ మాట్లాడారు. హనుమంతరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, నరసమ్మ, అనురాధ, విజయలక్ష్మి, ఏసమ్మ, పద్మ పాల్గొన్నారు.


ఈపూరులో..


అచ్చంపేటలో..


రెంటపాళ్లలో..


చిలకలూరిపేటలో..



విజయపురిసౌత్‌లో..


యడ్లపాడులో..


ముప్పాళ్లలో..



పెదకూరపాడులో..


గురజాలలో..


రాజుపాలెంలో..


నకరికల్లులో..



రొంపిచర్లలో..


మాచర్లలో..


పిడుగురాళ్లలో..


సత్తెనపల్లిలో..


బెల్లంకొండలో..


రెంటచింతలలో..



వినుకొండలో..


అమరావతిలో..



కారంపూడిలో..

సార్వత్రిక సమ్మె విజయవంతం


తాడేపల్లిలో సమ్మె ర్యాలీని ప్రారంభిస్తున్న పి మధు


కుంచనపల్లిలో మాట్లాడుతున్న వై నేతాజీ


మంగళగిరిలో


దుగ్గిరాలలో మాట్లాడుతున్న మాల్యాద్రి


పొన్నూరులో


కాజలో


కాకుమానులో


ఉండవల్లిలో


పెదనందిపాడులో ర్యాలీ

భారీ ర్యాలీలు, మానవహారాలు, సభల్లో పాల్గొన్న కార్మికులు
తాడేపల్లిలో సమ్మె ర్యాలీని ప్రారంభించిన మాజీ ఎంపీ పి.మధు

ప్రజాశక్తి -తాడేపల్లి : తాడేపల్లి కార్మికులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా గుడి వద్ద సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షతన జరిగిన సభలో మాజీ రాజ్య సభ సభ్యులు మధు ప్రసంగించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను నాలుగు కోడ్లుగా మార్చి కాల రాసేందుకు పూనుకుందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ రాంభూపాల్ మాట్లాడుతూ స్కీం వర్కర్ లందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను ఆలంబిస్తున్నారని విమర్శించారు. కార్మిక వర్గాన్ని బానిసలుగా చేసే చట్టం ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించేది లేదని తేల్చి చెప్పారు. ప్రైవేటీకరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం భారీ ప్రదర్శనగా తాడేపల్లి మెయిన్ రోడ్డు వెంబడి ఉండవల్లి సెంటర్ వరకు ప్రదర్శన సాగింది. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఆర్వీఎన్ నరసింహారావు, పిన్నమనేని విజయ, కంచర్ల కాశయ్య, టి వెంకటయ్య, ఆర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లి సెంటర్‌లో నిర్వహించిన ర్యాలీలో వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య, సిఐటియు రాజధాని అధ్యక్షులు ఎం రవి, వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ :** ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కొనసాగిస్తూనే, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని, సిఐటియు గుంటూరు జిల్లా నాయకులు వై నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామంలోని నటరాజ కళామందిరం వద్ద నుండి ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వరకు ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు పల్లె కృష్ణ, జొన్న శివశంకరరావు, కాజా వెంకటేశ్వరరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, డోకిపర్తి రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మంగళగిరి :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి.సమ్మె సందర్భంగా మంగళగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు బాగాన ప్రజా నాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపిస్తూ, డప్పుల వాయిద్యాలతో జరిగింది. గౌతమ్ బుద్ధ రోడ్డు, కొత్త బస్టాండ్, అంబేద్కర్ సెంటర్, దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, పొట్టి శ్రీరాములు విగ్రహం, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్, మిద్దె సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదగా గౌతమ్ బుద్ధ రోడ్ చేరుకొని పాత బస్టాండ్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. కార్యక్రమాలలో ప్రజాసంఘాల నాయకులు వివి జవహర్లాల్,ఎం బాలజీ, జెవి రాఘవులు, పి బాలకృష్ణ, వై కమలాకర్, టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చేబ్రోలు :** చేబ్రోలులో స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సిఐటియు నాయకులు చింతల శ్రీనివాస్, పి రాధ ప్రసంగించారు. **ప్రజాశక్తి దుగ్గిరాల :**దుగ్గిరాలలో నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ప్రసంగించారు. ముందుగా స్థానిక గ్యాస్ కంపెనీ నుండి ఎంపిడిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు, కె కోటేశ్వరరావు, వై స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - కొల్లిపర:** కొల్లిపర లో గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. సమ్మె సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు, నాయకులు ఎం జయప్రద, ములకా శివసాంబిరెడ్డి ప్రసంగించారు. కొల్లిపరలోని కేంద్ర సహకార బ్యాంక్, కొల్లిపర ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘం తదితర ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. **ప్రజాశక్తి ప్రత్తిపాడు:** ప్రత్తిపాడులో బస్టాండ్ సెంటర్‌నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు ప్రసంగించారు. వట్టిచెరుకూరు మండలంలో అంగన్వాడీ, ఆశ పంచాయితీ వర్కర్లు, బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారని సిఐటియు నాయకులు జి నాగరాజు తెలిపారు. **ప్రజాశక్తి - తాడికొండ :** తాడికొండలో చింతచెట్టు సెంటర్‌నుండి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, నాయకులు చింతల భాస్కరరావు ప్రసంగించారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్:తెనాలిలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి మార్కెట్ గాంధీచౌక్ కొత్తపేట, బోస్‌రోడ్డు మీదుగా పొట్టిశ్రీరాముల విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, యుటిఎఫ్ , ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తుళ్లూరు:** తుళ్లూరులో పారిశుధ్యకార్మికులు, సచివాలయం, అసెంబ్లీ, హౌస్‌కీపింగ్, అంగన్వాడీ, ఆశా తదితర రంగాల కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎం రవి,ఎం భాగ్యరాజు ప్రసంగించారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం: ఫిరంగిపురంలో పంచాయతీ కార్యాలయం నుండి ఎండిఒ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ప్రసంగించారు. **ప్రజాశక్తి - పెదనందిపాడు:** పెదనందిపాడులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ సంఘం జిల్లా కార్యదర్శి జి రమణ, సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు ప్రనసంగించారు. కాకుమాను మండలంలో సమ్మె సంద్భంగా మానవహారం నిర్మించి, అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ, నాయకులు కందుల శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. **ప్రజాశక్తి - పొన్నూరు :** పొన్నూరులో తహశీల్దార్ కార్యాలయం నుండి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, నాయకులు రమేష్ ప్రసంగించారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. **ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :** మండలంలో కాజా, చినకాకాని, ఆత్మకూరు, వడ్లపూడి, నూతక్కి గ్రామాలలో సమ్మెను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయవంతం చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యు.దుర్గారావు, ఎం.పకీరయ్య, బి. కోటేశ్వరి, పి.ప్రసాద్, జె.జానుబాబు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పెదకాకాని :**పెదకాకానిలో కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. వీరి నుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ నాయకులు ఎన్ శివాజి, కె రాజ్యలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మేడికొండూరు, పేరేచర్లలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా నాయకులు బైరగాని శ్రీనివాసరావు,నాయకులు బొట్ల రామకృష్ణ తదితరులు ప్రసంగించారు.


మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్


ఫిరంగిపురంలో


కొల్లిపరలో



పెదకాకానిలో


తాడికొండలో


తుళ్లూరులో


ప్రత్తిపాడులో


ఆత్మకూరులో


కొల్లిపరలో సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగస్తులు


చేబ్రోలులో


మేడికొండూరులో


తెనాలిలో

ప్రభుత్వ కళాశాల స్థలం ఆక్రమణ జరగలేదు

తహశీల్దార్ మధుబాబు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ స్థలం ఆక్రమణ అంటూ వస్తున్న ప్రచారంపై బుధవారం తహశీల్దార్ మధుబాబు స్పందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల స్థలంలో అక్రమంగా దారి వేశారంటూ కళాశాల కమిటీ వారు ఇచ్చిన అర్జీని పరిశీలించగా ఆ స్థలం పూర్తిగా నిరుపయోగంగా ఉంచడంతో పట్టణ ప్రభుత్వ కార్యాలయాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో గత తహశీల్దార్ గుంటూరు కలెక్టర్‌కు కోర్టు స్థలం, క్రీడా వికాస కేంద్రం కోసం రిపోర్టు పంపించడంతో గుంటూరు కలెక్టర్ మీకున్న అభ్యంతరాలను వ్యక్తపరచాలంటూ కాలేజ్ కమిటీకి నోటీసులు పంపారని అన్నారు. వారు రోజులు గడుస్తున్నా స్పందించకపోవడంతో కలెక్టరే జీవో ఎంఎస్ 570ప్రకారం ఆయనకున్న అధికారంతో నిరుపయోగంలో ఉన్న భూమిని కొన్ని సర్వే అంకెల ప్రకారం 2019లో సబ్ డివిజన్ చేశారన్నారు. దీనిలో భాగంగా ముందస్తు అనుమతిగా క్రీడావికాస క్రేందానికి, కొన్ని ఎకరాలను కోర్టుకు, మరికొన్ని ఎకరాలను కేటాయించగా 17సెంట్ల భూమి దారి కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కాలేజీకి సంబంధించిన భూమిని ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించారని చేస్తున్న ఆరోపణలో నిజం లేదని తెలిపారు.

ప్రజల తిరుగుబాటుతో విప్లవం పుడుతుంది

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు తిరుగుబాటుకు ప్రతిపక్షాలు తోడైతే విప్లవ పుడు తుందని అది కూటమి ప్రభుత్వాన్ని నాలుగు సంవత్సరాల్లో కాల్చేస్తుందని వైసిపి మాజీ ఎమ్మెల్యే కాసుమహేష్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెంటపాళ్ళ పర్యటనలో నిబంధనలు ఉల్లం ఘించారని మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడుపై సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో విచారణ నిమిత్తం సత్తెన పల్లి పోలీస్ స్టేషన్‌కు బుధవారం వచ్చారు. అనంతరం మహేష్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఒక్క కేసు పెడితే మేము మూడు కేసులు పెడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ మిర్చి, పొగాకు ధరలు పతనం అవటంతో రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతుంటే వారిని ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి ప్రతి పక్షాలపై కేసులు ఎలా బనాయించాలో ఆలోచిస్తున్నాడని పేర్కొన్నారు. రైతులు , ప్రజల పక్షాన వైసిపి పోరాడుతుందని అన్నారు.

బాధితులకు శివశక్తి సాయం అభినందనీయం

ప్రజాశక్తి - వినుకొండ

అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ సాయం చేస్తున్న శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సేవలు అభినంద నీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు.సరికొండ పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దాచి బ్రహ్మయ్య, అనిల్, పాపయ్య బాధిత కుటుంబాలకు వంటసామాగ్రి, నిత్యవసర సరుకులు, బియ్యం, దుస్తులు, ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి అన్ని విధాల ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, మేనేజర్ రమేష్, నాయుకులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ చైర్మన్‌గా సైదులు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా కట్టెబోయిన సైదులు నియమిస్తూ ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గతంలో బృందావనం గోశాల ట్రస్ట్‌కు, ఇతర ఆలయాల్లో నిర్వహించిన ఉత్సవాలకు చైర్మన్‌గా వ్యవహరించి భక్తుల మన్నలను పొందారు. తన నియామకానికి కారకులైన టిడిపి నేతలకు సైదులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తోన్న కూటమి ప్రభుత్వం

రాష్ట్ర రవాణా యువజన, క్రీడల శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర రవాణా యువజన, క్రీడల శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. సత్తెనపల్లి పట్టణం లోని స్టేషన్ రోడ్‌లో ఉన్న కన్నా లక్ష్మీనారాయణ క్రీడా ప్రాంగణాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేకన్నా లక్ష్మీ నారాయణతో కలిసి బుధవారం ప్రారంభించారు. శిలాఫలకాలను ఆవిష్కరించి షటిల్ ఆడి లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు సత్తెనపల్లి పెట్టింది పేరని జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో క్రీడాకారులు రాణిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.2.5 కోట్లతో స్టేడియంను నిర్మించామని స్టేడియం అభివద్ధికి 2.5 కోట్లు నిధులు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి మండిపల్లి మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాజధానిలో 2500 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రికెట్ ఫుట్బాల్ స్టేడియంలో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. తిరుపతి వైజాగ్‌లో మాదిరిగా విజయవాడలో క్రీడా అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయి ఫుట్‌బాల్‌జిమ్నాస్టిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మంత్రి సత్కరించారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. సత్తెనపల్లి ఆర్డీవో జి. రమణకాంత్ రెడ్డి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ టిడిపి విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి కోటేశ్వరరావు రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహా రావు టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి దరువూరి నాగేశ్వరరావు లగడపాటి గజానన గద్దె అప్పారావు మామిడి వెంకటేశ్వరరావు జనసేన నాయకులు తవిటి భవనారాయణ బిజెపి నాయకులు కట్ట శంకర్రావు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

పాడి రైతుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా బుధవారం వినుకొండ మండలం చీకటికల పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం సహకారం అందిస్తూ ఆదుకుంటుందన్నారు. పాడి రైతులకు గడ్డి విత్తనాలు, దాణా రాయితీపై అంద జేస్తుందని, పాడి రైతులకు అందిస్తున్న మేలైన పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చు అని తెలిపారు. సబ్సిడీపై విత్తనాలను, దాణా కట్టలను రైతులకు పంపిణీ చేశారు. రైతులు పశుగ్రాసాన్ని పెంచుకొని పాలదిగుబడి పెంచుకోవాలన్నారు. జిడిసిసి చైర్మన్ మక్కన మల్లికార్జునరావు, గ్రామసర్పంచి వెంకటరెడ్డి, లావు తిరపతి రాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటశ్వర్ రెడ్డి, పిట్టమండ పశువైద్యాధికారి అమీర్ భాష, అంబులెన్స్ వైద్యులు మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన తిరుమల ప్రసాద్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ కుడికాలువ జలవిద్యుత్ కేంద్రాన్ని శ్రీశైలం ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ ఛీఫ్ ఇంజనీర్ జి.తిరుమల ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. శ్రీశైలం క్రస్ట్ గేట్లు ఎత్తి నాగార్జునసాగర్కు నీటి విడుదల జరుగుతుండటంతో కుడి జలవిద్యుత్ కేంద్రంలో పవర్ జనరేషన్కు సిద్ధంగా ఉండాలని సూచించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెన్కో క్వార్టర్స్ పరిశీలించారు. జెన్కో అధికారులు సీఈ తిరుమల ప్రసాద్ శాలువా. పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కుడి జలవిద్యుత్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ అప్పాజి, ఎస్ఈ సివిల్ కె వెంకటరమణ, సివిల్ ఈఈ సుబ్రహ్మణ్యం, 327 యూనియన్ సెక్రటరి బి సూరజ్ చంద్, అధ్యక్షుడు ఎం సాంబశివ, ఎన్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



తిరుమల ప్రసాద్‌ను సత్కరిస్తున్న అధికారులు

మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని కామేపల్లి గ్రామంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఐ.వెంకటరావు ఆధ్వర్యంలో బుధవారం షెడ్‌నెట్ నిర్వాహకులకు మిరపనారు పెంపకం మేలైన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన నర్సరీ చట్టం 2010 గురించి నర్సరీ యాజమానులకు అవగాహన కల్పించారు. నర్సరీ చట్టం ప్రకారంగా రిజిస్ట్రేషన్ చేసు కోవాలని అన్నారు. ఎవరైనా నర్సరీ చట్టం అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఖరీఫ్ 2025-26 మిరప పంటకు ఇన్సూరెన్స్ కోసం ఎకరానికి రూ.360లు ప్రీమి యం చెల్లిస్తే రూ.90వేల వరకు కవరేజ్ వర్తిస్తుందన్నారు. నమోదు చేసుకోవడానికి ఈ నెల 31 చివరి రోజు అన్నారు. మిరప పంట వేసే ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాఖ జిల్లా ఉద్యాన శాఖధికారి కోరారు. కార్యక్రమంలో భాగంగా నగేష్ నర్సరీ యాజమానులకు మిరపనారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఉద్యాన అధికారి యం.అంజలి బాయి, గ్రామ ఉద్యాన సహాయ కులు, నర్సరీ నిర్వాహకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మండల స్థాయి బియ్యం స్టాక్ పాయింట్లు తనిఖీ



వివరాలు అడిగి తెలుసుకుంటున్న గంజిమాలదేవి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాల దేవి అధికారులను ఆదేశించారు. సత్తెనపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఉన్న పౌరసర ఫరాల శాఖ మండల స్థాయి బియ్యం స్టాక్ పాయింట్‌ను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ పాయింట్లు బియ్యం పంచదార నిల్వలను పరిశీలించారు. ప్రతినెల రేషన్ డిపోలకు ఎన్ని బియ్యం, పంచదార సరఫరా చేస్తున్నా ఇతర వివరాలను పౌరసరఫరాల శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముందుగా నాగార్జున నగర్‌లో ఉన్న 6 నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆమె తనిఖీ చేశారు. పంచదారలో వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆదేశాల మేరకు స్కూల్స్ హాస్టల్స్ రేషన్ దుకాణాలను తనిఖీ చేస్తున్నామని చెప్పారు. గంజిమాల దేవి వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎంఈ ప్రసాద్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నారదముని, లీగల్ మెట్రాలజీ ఐసిడిఎస్ విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బుధవారం బార్ అసోసియేషన్ హాల్‌లో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక సీనియర్ అడ్వకేట్. డి. చెన్నయ్య నిర్వహించారు. బార్ అసోసియేషన్ నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ 2025, 2026 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్‌అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా. కమదన. కుమారస్వామి. ఉపాధ్యక్షులు. పి.భవానీ, వి.యస్. ప్రధాన కార్యదర్శి కోపూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ పి. మాణిక్యం, ట్రెజరర్ ఎం. లోకేశ్వరి, లైబ్రరియన్‌యస్. వి.కోటేశ్వర రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ కమిటీని సీనియర్ అడ్వకేట్ రెడ్డి, సాంబ శివరావు, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేసారు.

అన్నదాత సుఖీభవ లబ్దిదారుల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన లబ్దిదారుల జాబితాలను ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించినట్లు మండల వ్యవసాయ అధికాణి డి.పాపకుమారి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని రైతు సోదరులు లబ్దిదారుల జాబితాలలో మీ పేర్లను తనిఖీ చేసుకోవాలన్నారు. ఈ పథకానికి అర్హత ఉండీ జాబితాలో పేర్లు లేని రైతులు మీ గ్రామ రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి, అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ పోర్టల్‌లో ఈనెల 13వ్ది లోపు ఫిర్యాదు చేయా లన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది బి.అంజి నాయక్, కె. శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఈపూరు

ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు పల్నాడు జిల్లా ఎస్ఈ డాయిష్ట్రఓ పి విజయకుమార్ తెలిపారు.సాధారణ తనిఖీలలో భాగంగా రొంపిచర్ల మండలంలోని బుచ్చి పాపన్న పాలెం, ఈపూరు మండలంలోని ఎ.ముప్పాళ్ళ, ఈపూరు, ఊడిజెర్ల విద్యుత్ ఉపకేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోవోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా రూ.62 కోట్లు మంజూరయ్యాయన్నారు. లోవోల్టేజ్ సమస్య ఉన్న ఫీడర్లకు కొత్త లైన్లు, బ్రేకర్లు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా గృహాలకు విద్యుత్ వినియోగానికి సోలార్‌ను ఏర్పాటు చేస్తున్నారని వన్ కిలో వాట్‌కు రూ.30 వేలు, టూ కిలోవాట్‌కు రూ. 60 వేలు, మూడు కిలోవాట్ ఆ పైన రూ.78 వేలు రాయితీతో అందజేస్తున్నామన్నారు. గృహ వినియోగదారులు పీఎం సూర్యఘర్ ఏర్పాటుకు మొగ్గు చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏడిఈ బి వెంకటేశ్వర రెడ్డి, ఏఈ ఎస్ గాంధీ బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు నూతన చట్టాల పట్ల అవగాహన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి భారత నూతన చట్టాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని గుంటూరు జె.సి న్యాయ కళాశాల విద్యార్థులు బుధవారం అన్నారు. స్థానిక గాంధీ పేట సమీపంలో ఉన్న టువంటి ఎన్.ఆర్.ఐ జూనియర్ కళాశాలలో త్రిపురం సురేంద్ర ప్రసాద్(నాని), కే.పుల్లారావు, ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన చట్టాలపట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్,(ఆన్లైన్లో జరిగే మోసాలు) డిజిటల్ అరెస్ట్, గహహింస, బాల్య వివాహాలు,గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, పోక్సో యాక్ట్, భారతీయ న్యాయ సంహిత అంశాలపై మాట్లాడారు. విద్యార్థి దశలోనే నూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవచ్చున్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, ఏఎస్ఎఫ్ పల్నాడు జిల్లాఅధ్యక్షులు మేకపోతుల నాగేశ్వర రావు, నాయుడు సాయి పాల్గొన్నారు.



విత్తనశుద్ధి విధానాన్ని రైతులకు తెలుపుతున్న ఏవో

విత్తన శుద్ధితో మంచి ఫలితాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

విత్తన శుద్ధి చేయటం వలన వ్యవసాయ రంగంలో మంచి లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు అన్నారు. పొలం పిలుస్తుంది కార్య క్రమంలో భాగంగా బుధవారం పెద్ద కొండూరు గొడవర్రు గ్రామాలలో విత్తన శుద్ధి చేయటం వలన రైతులకు కలిగే లాభాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విత్తన శుద్ధి చేయటం వలన మొలక శాతం పెరుగుతుందని పైరు లేత దశలో ఆశించే చీడపీడల బారి నుండి కాపాడు కోవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జ్యోతి మౌనిక దీప్తి లక్ష్మి దుర్గ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రెడ్‌బుక్‌పై కోర్టును ఆశ్రయిస్తాం : జూపూడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మంత్రి నారా లోకేష్ వద్ద ఉన్న రెడ్‌బుక్‌ను న్యాయ స్థానంలో అప్పగించాలని కోరుతూ త్వరలో పిటీషన్ వేయ నున్నట్లు మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ తెలిపారు. టిడిపి నేతల దాడిలో గాయపడిన మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వ రరావును బుధవారం ఆయన స్థానిక రమేష్ ఆస్పత్రిలో పరా మర్శించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండగా లోకేష్ రెడ్ బుక్ పేరుతో కొత్త రాజ్యాంగం అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈపుస్తకంలో ఎవరి పేర్లు ఉన్నాయో..వారి వివరాలు...వారి పేర్లు ఎందుకు నమోదు చేశారో చెప్పాలని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.ఈ పుస్తకాన్ని న్యాయస్థానంలో అప్పగించాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వంను ప్రశ్నించే వారిని ఎవరినైనా అరెస్టు చేయడానికి కూటమి నేతలు వెనుకాడటంలేదన్నారు. రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డి, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ సమన్వయకర్త డైమండ్‌బాబు నాగమల్లేశ్వరరావును పరామర్శించిన వారిలో ఉన్నారు.




ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

డెంగీ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి

జాతీయ డెంగీ వ్యాధి మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం తాడేపల్లి కళ్లం వెంకటరెడ్డి జిల్లా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ సుధీర్ కుమార్ మాట్లాడుచు ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటుతో డెంగీ వ్యాధి వస్తుందని తెలిపారు. 103 డిగ్రీల ఫారెన్ హీట్ తో హటాత్తుగా వచ్చే జ్వరం, నొప్పులు, ఒంటిమీద రాష్, వాంతులు కూడా, కొన్ని సందర్భాలలో ప్లేటిలెట్స్ పడిపోయి ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్ శివ శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.తాతిరెడ్డి, పీడీ రాజన్‌నాయక్, అన్వర్, నాంచారయ్య హెల్త్ అసిస్టెంట్ జయరాజు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నిడమర్రు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మండెపూడి శేషారత్నం కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వేలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఉయ్యూరు ఫణీంద్ర రెడ్డి, నరేంద్ర రెడ్డి, కంఠం బుల్లిరెడ్డి, తాడిబోయిన వెంకటేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యంతోనే ఉన్నత లక్ష్యాలు

ప్రజాశక్తి - పెదకాకాని

సాంకేతిక నైపుణ్యంతోనే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని ప్రొఫెసర్ డా.విలియమ్ వోక్స్ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో బుధవారం అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక పర్డ్యూ యూనివర్సిటీలో ప్రారంభమైన "ఎపిక్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్డ్యూ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ విలియమ్ వోక్స్ వివిఐటి విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులు, ఆధ్యాపకులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ సర్వీసెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా వివిఐటి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిటీలలో మంచికోసం వినియోగించేలా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. అనంతరం



డాక్టర్ వోక్స్‌ను సన్మానిస్తున్న ప్రొఫెసర్లు

ప్రొఫెసర్ డాక్టర్ విలియమ్ వోక్స్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, వివిఐటి ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి. అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, సిఎస్పీ సంధానకర్త డాక్టర్ ఐ.ఎల్.జె. భక్తసింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

కాపు సమస్యల కోసం ఉద్యమిస్తా : చందు జనార్ధన్



ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

కాపుల సమస్యల కోసం ఉద్యమిస్తామని కాపు జేఏసీ నాయకులు చందు జనార్ధన్ తెలిపారు. ఈమేరకు బుధవారం ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మానవ వనరులు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్‌లకు బుధవారం పంపించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. జనసేన కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వినతి పత్రాన్ని అందజేయాలని ఎమ్మెల్సీ హరిప్రసాద్, కళ్యాణ్ శ్రీనివాసరావు, ఏపీ ఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులు జొన్నా రాజేష్ మాట్లాడుతూ, కాపు జేఏసీ తీర్మానించిన తొమ్మిది తీర్మానాలు కాపుల అభ్యున్నతికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు జొన్నా రాజేష్, దాసరి దుర్గా మల్లేశ్వరరావు, చవ్వాకుల కోటేష్ బాబు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు, నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు తప్పనిసరిగా గుర్తింపుకార్డులు పొందాలి

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని తహశీల్దార్ సిద్ధార్థ తెలిపారు బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో కౌలు రైతు కార్డులపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు కార్డు పొందడం వలన కౌలుకు వేసే పొలంలో పంటను నమోదు చేసుకోవచ్చని అలానే అన్నదాత సుఖీభవ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్డు పొందుట వలన సబ్సిడీపై ఎరువులు విత్తనాలు పొందవచ్చు అన్నారు అధిక వర్షాల వలన పంట నష్టం జరిగినప్పుడు కౌలు రైతు కార్డు ఉన్నట్లయితే ఇన్పుట్



సదస్సులో పాల్గొన్న అధికారులు

సబ్సిడీ కూడా పొందవచ్చు అని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కూడా అమ్ముకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల వీఆర్వోలు ఏఈవోలు వీఏఏలు పాల్గొన్నారు.

సాధికారితకు ఐక్యత - పోరాటాలే మార్గం...



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

వెనుకబడి ఉన్న బీసీల సాధికారితకు ఐక్యమత్యంగా పోరాడాలని ఈ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. ఈనెల 15 తన జన్మదినం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగంతో కలిసి 70 వసంతాల ప్రగతి మహోత్సవం పేరుతో ఆత్మీయ అభినందన సత్కార సభను విజయవాడలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మానేపల్లి వివిఎస్ మూర్తి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఆహ్వాన కమిటీ చైర్మన్ గుంటుపల్లి ఉమామహేశ్వరరావులు శంకరరావుకు బుధవారం ఆహ్వాన పత్రికను అందించి, శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పొనుగుపల్లి శ్రీనివాస్, కెవివి సత్యనారాయణ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ ఇండస్ట్రీస్, ఎం.మల్లికార్జునరావు దానా గౌడ్‌లతో పాటు, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

వరి విత్తనం నాటే ముందు విత్తన శుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వరి సాగు చేసే రైతులు విత్తనం నాటే ముందు విత్తన శుద్ధి తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి సుగుణ బేగం అన్నారు. బుధవారం మండలం పరిధిలోని వంగిపురం, మేడవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి షేక్ సుగుణ బేగం రైతులకు డిజిటల్ క్రాప్ సర్వే గురించి తెలిపారు. మీ గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క రైతు పంట



మాట్లాడుతున్న ఏవో సుగుణ బేగం

నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. కిసాన్ డ్రోన్స్ 80 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గలవారు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బం అల్లాభక్షు, రైతులు పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న తహశీల్దార్ హేనాప్రియ

సమస్యలు పరిష్కరిస్తాం : తహశీల్దార్

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని నాగులపాడు ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తహశీల్దారు ఎస్.హేనాప్రియ తెలిపారు. బుధవారం నాగులపాడు ఎస్సీ కాలనీను సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న డ్రెయినేజీ, తాగు నీరు, వీధి దీపాల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటాని కాలనీవాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.శ్వేత పాల్గొన్నారు.



చైర్మన్ కోటేశ్వరావును పరామర్శించిన టిడిపి నాయకులు

శివాలయం చైర్మన్ "బోగి"కి పరామర్శ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ద్వారకా నగర్‌లో గుండెకు స్టంట్ వేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక శ్రీ గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బోగి కోటేశ్వరరావును బుధవారం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్, ఉపాధ్యక్షుడు రేఖా సుధాకర్ గౌడ్, పలువురు దేశం తమ్ముళ్ళు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటేశ్వరరావు త్వరగా కోలుకొని శివాలయం అభివృద్ధి కార్యక్రమంలో యధావిధిగా పాల్గొనాలని కోరారు. పరామర్శించిన వారిలో టీడీపీ జిల్లా పద్మశాలియ సాధికారిక సమితి కార్యదర్శి జొన్నాదుల బాలకృష్ణ, టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, టీడీపీ నాయకులు తోట కరుణ కుమార్, నల్లగొర్ల శ్రీరామకృష్ణ, శివయ్య, బీజేపీ నాయకులు మాదల వెంకటేశ్వరావు ఉన్నారు.



పనులు ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

తాగునీటి పైపుల పనులు ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో 14 లక్షల 70 వేల రూపాయల ఖర్చుతో తాగునీటి పైపుల నిర్మాణ పనులను గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బుధవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంగపూడి కిషోర్ బాబు, కత్తిక శ్రీరాములు, షేక్ ఇమాంస తదితర గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

సస్య రక్షణ పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి - తుళ్లూరు

పంటల సాగులో సంపూర్ణ సస్య రక్షణ పద్ధతులపై రైతులకు వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని పెదపరిమి, హరిశ్చంద్రపురంలో వ్యవసాయాధికారి ఎ.సంధ్యారాణి, లాం శాస్త్రవేత్తలు రాజేష్ చౌదరి, డాక్టర్ శ్రీలత, రాజాసింఖలతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేల గళ్లా మాధవి

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా శంకుస్థాపన

రూ.2కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక 25, 31వ డివిజన్లలో రూ.2కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 డివిజన్‌లోని సాయి నగర్ క్రాస్ రోడ్డులో రూ.50 లక్షలతో సిమెంటు రోడ్డు, డ్రెయిన్లు, మహాత్మా గాంధీ నగర్ మెయిన్ రోడ్డు, ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో రూ. 50 లక్షలతో సిసి డ్రెయిన్లు, ఆర్సీసీ కల్వర్టులు, అలాగే ఆదర్శ్ నగర్ 2వ లైన్ మెయిన్ రోడ్డులో రూ.16 లక్షలతో డ్రెయిన్లు కల్వర్టుల నిర్మాణం, సుబ్బారెడ్డి నగర్ మెయిన్ రోడ్డులో 2 వ లైన్లో రూ.49 లక్షలతో సీసీ రోడ్లు, 31వ డివిజన్ ఏటి అగ్రహారం 1,2 క్రాస్ రోడ్లలో 35 లక్షలతో సీసీ డ్రెయిన్లు మొత్తం రూ.2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. అభివృద్ధి, సంక్షేమంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఇప్పటికే ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణ పనులు జీరో లైన్ నుండి పనులు ప్రారంభమ య్యాయి. పనులు వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, దాసరి జ్యోతి, అడపా మాణిక్యాలరావు,కదిరి సంజయ్, సాయి, బుడే, బీజేపీ బుజ్జి, ప్రసాద్, వేముల చిన్న తదితరులు పాల్గొన్నారు.

భారతీయ బహుజన ప్రజారాజ్యం పార్టీకి ఈసీ షోకాజు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో 2019 నుండి గత 6 ఏళ్లలో కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, రిజిస్టర్ చేయబడిన, గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు భారత్ ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులను జారీ చేసిందని గుంటూరు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు అరండల్‌పేటలోని భారతీయ బహుజన ప్రజారాజ్యం పార్టీకి షోకాజు వచ్చినట్లు తెలిపారు. ఈ నోటీసులో ఆపార్టీ అధ్యక్షులుగానీ, కార్యదర్శి గానీ ఈనెల 16వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి అన్ని రకాల ఆధార పత్రాలతో రాత పూర్వకంగా వివరణ లేఖ అందజేయాల్సి ఉంటుందన్నారు. వెలగపూడి, రాష్ట్ర సచివాలయం, 5వ బ్లాక్‌లో ప్రధాన ఎన్నికల అధికారి ఎదుట ఈనెల 21న వ్యక్తిగతంగా హాజరు కావాలని సూచించారు.

సిఎంఎ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ ప్రభంజనం

ప్రజాశక్తి - గుంటూరు



ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఎ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యా ర్థులు అఖిల భారత స్థాయిలో ర్యాంకుల ప్రభంజనాన్ని సృష్టిం చారని మాస్టర్‌మైండ్స్ విద్యా సంస్థల అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలియజేశారు. బుధవారం బ్రాడీపేటలోని సంస్థ మెయిన్ బ్రాంచిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో 10 ర్యాంకులలో 11 మంది ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు చెప్పారు. పి.సాయిరాఘవేంద్రరెడ్డి 4వ ర్యాంకు, ఎం.గాయత్రి శ్రావ్య 5వ ర్యాంకు, సిహెచ్.మైత్రిక, బండిరెడ్డి మహేష్‌లు 6వ ర్యాంక్, టి.మనోజ్ఞ, పి.కౌశిక్‌రాజ్, ఎ.విజేత 8వ ర్యాంకు కె.దీక్షిత్ 9వ ర్యాంకు, ఎస్.సాత్విక, టి.గౌతమ్‌కుమార్ 10వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఆయా ర్యాంకర్లను ప్రత్యేకంగా అభినందించారు.

సమ్మెతో మిర్చి అనుబంధ పరిశ్రమల బంద్

ప్రజాశక్తి - గుంటూరు



మిర్చియార్డు వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గుంటూరు నగరంలోని మిర్చి పరిశ్రమ పూర్తిగా బంద్ అయ్యింది. వేలాదిమంది మిర్చి కార్మికులు సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం కావడంతో కోల్డ్ స్టోరేజీలు, మిర్చి యార్డ్, మిర్చిగూడేల లావాదేవీలు నిలిచిపోయాయి. సమ్మెలో భాగంగా వందలాది మంది మిర్చి కార్మికులు మిర్చి యార్డు ప్రధాన గేటు ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 'కార్మిక కోడ్‌ల' పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్రం బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనిని 10 గంటలకు పెంచిందని తెలిపారు. ముఠా కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర శాసనచట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. భారతదేశం లాంటి వ్యవసాయ దేశంలో గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, దీంతో కార్మిక వర్గానికి కూడా పనులు లేని దుస్థితి ఏర్పడుతున్నదని కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరల చట్టం చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోల్డ్ స్టోరేజ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు విష్ణు, గోవిందరావు నాయకులు కోటిబాబు, తిరుపతి రమణ, అప్పలనాయుడు, భాస్కర్, ఆదినారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

ప్రజాశక్తి - గుంటూరు

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఆర్టీసి ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ మేరకు బుధవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, నేషనల్ మజ్దూర్ అసోసియేషన్, ఆర్టీసి ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అలాగే ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తేవటం సరికా దని అన్నారు. పనిగంటల పెపును, రాత్రివేళ మహిళలతో పనిచేయించే విధానాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలను విద్యుత్తు బస్సుల పేరుతో పూర్తిగా నెర్వీర్యం చేస్తున్నారని, విద్యుత్ బస్సులను ఆర్టీసీ సంస్థకే కేటాయించి, నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని, ఉద్యోగులకు వేతన సవరణను ఇవ్వాలని, బకాయిలు చెల్లిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు టివిజి రవిశంకర్, ఎంవిఎస్ రామకృష్ణ, ఆర్.శ్రీనివాసరావు, మజ్దూర్ యూనియన్ నాయకులు పి.అమర్నాథ్, సుబ్బారావు, శంకర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రత్నాకర్, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ పోస్టాఫీసు వద్ద ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - గుంటూరు



నిరసనలో పాల్గొన్న పోస్టల్ ఉద్యోగులు

సార్వత్రిక సమ్మెలో భాగంగా అరండల్ పేటలోని హెడ్‌పోస్టాఫీసు వద్ద ఉద్యోగులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఎన్‌పిఎస్, యుపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 8వ వేతన సంఘాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, ఎన్‌జెసిఎం అభిప్రాయాలను టర్మ్‌ఆఫ్ రిఫరెన్స్‌లో తీసుకో వాలని, కారుణ్య నియామకాలపై ఐదు శాతం సీలింగ్ ఎత్తివేయాలని, కంటింజెంట్, జిడిఎస్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేసి అటానమస్ బాడీ ఉద్యోగులకు ఇచ్చిన సౌకర్యాలను కల్పించాలని, ఐడీసీల ఏర్పాటును ఉపసంహరించు కోవాలని, అశాస్త్రీయమైన టార్గెట్ల పేరుతో ఉద్యోగులపై వేధింపులు ఆపాలని తదితర డిమాండ్లతో పోస్టల్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి4 జాతీయ ఉపకార్యదర్శి సిహెచ్ విద్యాసాగర్, జిడిఎస్ జాతీయ ఉప కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, డివిజనల్ కార్యదర్శులు సిహెచ్.రాము, ఎన్.వి. రాఘవేంద్ర, పెన్షన్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ నాగేశ్వరరావు హాజరై సంఘీభావం తెలిపారు.

రైతుల కోరికమేరకు ప్లాట్లు కేటాయింపు

పెనుమాకలో మంత్రి నారాయణ వెల్లడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో తొలి విడత భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు వారు కోరుకున్న ప్రదేశాల్లోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వనున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. తాడేపల్లి మండలం పెనుమాకలో బుధవారం రాత్రి ఆయన పర్యటించారు. స్థానిక అధికారులతో కలిసి భూములిచ్చిన రైతులతో సమావేశమైన మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధానిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయ న్నారు. రైతుల తమ ప్లాట్ల గురించి ప్రస్తావించగా రైతుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ప్లాట్ లు కేటాయించాలని అధికారులకు మంత్రి సూచించారు. ల్యాండ్ పూలింగ్ లో భూములిచ్చిన రైతులకు ప్లాట్ ల కేటాయింపుపై చర్చించారు. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ ల కేటాయింపుపై రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఇందుకు మంత్రి అంగీకరించారు. రైతులు కోరుకున్న ప్రాంతంలోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయిస్తామన్నారు.



హెచ్‌ఎంకు మైక్ సెట్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఎస్‌ఆర్‌కెహెచ్‌హెచ్ స్కూల్‌కు పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి - అమరావతి

అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూలులో (1981-1982) సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం మైక్ సెట్‌ను పాఠశాలకు బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.విజయ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన విద్యా బుద్ధులు నేర్పి, విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండటానికి పునాదిగా నిలిచిన పాఠశాల అభ్యున్నతికి పూర్వ విద్యార్థులు వెన్నుదన్నుగా నిలవటం అభినందనీయమని అన్నారు. గత నెల 21,22 తేదీల్లో పాఠశాల పూర్వ విదార్థల ఆత్మీయ సమ్మేళనంలో రూ.80వేలు విలువ గల మైక్‌సెట్, కలర్ ప్రింటర్, రాత్రి సమయంలో పదవ తరగతి విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా ఇన్వర్టర్, అందజేస్తామని వారు ప్రకటించినట్లు తెలిపారు. పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తామన్న నేపథ్యంలో విద్యార్థులకు ఉపయోగపడే మైక్ సెట్ అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు కన్నెధార కోటేశ్వరరావు, నందిగామ కోటేశ్వరరావు, గాలి కోటేశ్వరరావు, వాసిపల్లి వెంకటరెడ్డి, దారా ప్రసాదు, పాఠశాల జూనియర్ అసిస్టెంట్ వై.గోపి, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు కనీస వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - గుంటూరు



సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్

మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు కనీస వేతనాలు ఇవ్వాలని ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందికిషోర్ డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట బుధవారం సమ్మె నిర్వహించారు. సమ్మెలో మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లు నూరుశాతం సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, ఇండియన్ స్ట్రోక్ అసోసియేసన్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ, ఐఎంఎ జిల్లా కార్యదర్శి డాక్టర్ సాయికృష్ణ, జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సమ్మె శిబిరానికి విచ్చేసి మద్దతు పలికారు. డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ మెడికల్ రిప్‌ల న్యాయమైన డిమాండ్లకు సంపూర్ణ మద్దతు తెలిపారు. డాక్టర్ విజయ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మందుల విక్రయాల వల్ల అనేక దుష్ప్రభావాలు ఉన్నాయని, వాటికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఉన్నత చదువులు చదివి, కష్టపడి ఉద్యోగాలు సాధించిన మెడికల్ రిప్‌లకు కనీస వేతనాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఉద్యోగు లు సంతోషంగా విధులు నిర్వహించేందుకు కంపెనీలు తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్‌లు కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయకూడదనే నిబంధన సరికాదన్నారు. మెడికల్ రిప్‌లకు కనీస వేతనం రూ.35వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ లేబర్ కోడ్‌లవల్ల మెడికల్ రిప్‌లకు కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా మెడికల్‌రిప్‌ల విధులపై నిఘా పెట్టటం వారి స్వేచ్ఛను హరించటమే అవుతుందన్నారు. ఇటువంటి విధా నాలు విడనాడాలన్నారు. సమ్మెకు ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు వివికె.సురేష్ మద్దతు పలికారు. కార్యక్రమంలో ఎపిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర కమిటీ సభ్యులు ఫణింద్ర, ఎండి సలీం, జిల్లా కార్యదర్శి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.